


నవభూమి

జిల్లా అనుబంధం

25 జులై,2025 శుక్రవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


### కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస

# విద్యా ప్రమాణాల పెంపు

- విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా
- ఖమ్మంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు
- ఎన్ఎస్‌పి కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యోగితా

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 24:** కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు. విద్యా శాఖ కార్యదర్శి, విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం ఎన్.ఎస్.పి. కాలనీ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలోని కృత్రిమ మేధస్సు (ఏఐ) పై ఏర్పాటు చేసిన ఏఐఏఎక్స్ఎల్ ల్యాబ్ ను, 4వ తరగతిలో





విద్యా బోధనను విద్యాశాఖ కార్యాదర్శి పరిశీలించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు.

ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లో పిల్లలకు ఏం నచ్చింది, కంప్యూటర్ పాఠం అనుభవం ఎలా ఉంది, చదవడం సులభంగా వస్తుందా, అర్థం అవుతుందా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 4వ తరగతిలో బోధన తీరును పరిశీలించిన విద్యా కార్యాదర్శి మంచి బోధనా పద్దతులను అనుసరిస్తున్న ఉపాధ్యాయురాలు వలసాల ఉమను అభినందించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపోందించేందుకు ఏఐ ల్యాబ్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం



ఉన్న స్థితిగతుల ఆధారంగా కంప్యూటర్ లో బోధన జరుగుతుందని, పిల్లలకు చదవడం, చదివింది అర్థం చేసుకోవడం ఏఐ బోధనతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. తెలుగు, ఆంగ్లం, బేసిక్ మ్యాథ్స్ ను ఏఐ ద్వారా విద్యార్థులు క్రమ పద్ధతిలో నేర్చుకునేందుకు అవకాశం లభించిందని అన్నారు. పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల చదువుతున్నారని తెలుసుకున్న విద్యా శాఖ కార్యదర్శి పాఠశాల సిబ్బందిని అభినందించారు. మన పాఠశాలకు వచ్చిన పిల్లలు వేరే పాఠశాలకు వెళ్లకుండా చూసుకోవాలని, 5వ తరగతి తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వైపు వెళ్లేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన ప్రారంభించామని 1 నుంచి 5వ తరగతి వరకు ఏఐ బోధించే పాఠాలను ఒక యాప్ కు అనుసంధానించి ప్రతి విద్యార్థి పురోగతి ఏ విధంగా ఉంటుందో అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో 30 కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ విద్యార్థులకు ఏఐ ల్యాబ్ తరగతి ఉండేలా షెడ్యూల్ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెలా పిల్లల



పురోగతిపై సమీక్షలు పెట్టుకోవాలని, ఖమ్మం నగరాన్ని ప్రాథమిక విద్యలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి – జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, హెడ్ మాస్టర్ బుర్రీ వెంకన్న, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

# రేపు దిశా సర్వసభ్య సమావేశం

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం జులై 24 నవభూమి ప్రతినిధి:** రేపు శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,



శాసనమండలి, శాసనస భ్యులు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికా రులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనులపై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారు లను ఆదేశించారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**కొత్తగూడెం జులై 24 నవభూమి ప్రతినిధి:** భార్య హత్య కేసులో భర్త కు జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లికి చెందిన వట్టి నాగేశ్వరరావు తన ఏకైక కుమార్తె వెంకటలక్ష్మి (సుధా) ను మంగపేట మండలం తిమ్మంపేట కు చెందిన బత్తుల సాంబయ్య కుమారుడు శ్రీనివాస్ కు (ప్రస్తుత నివాసము సుందరయ్య నగర్ మణుగూరు ) 16 సంవత్సరాల క్రితం కట్న కానుక లిచ్చి వివాహం జరిపించినారని ప్రస్తుతం వారికి ఒక కుమారుడు బత్తుల కార్తీక్( 15 ) ఉన్నాడని, తన కూతురు వివాహం జరిగిన రెండు సంవత్సరంల నుండి బత్తుల శ్రీనివాసు అతని అక్క కుక్కునూరి సావిత్రి ఇద్దరు కలిసి పెళ్ళపుడు ఇచ్చిన రెండు ఎకరాల భూమిని అమ్మి డబ్బులు తేవాలని తన కూతురు వెంకటలక్ష్మి పై గొడవ పడి తిట్టి కొట్టి చిత్రహింసలు పెట్టే వారని, వారు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక చాలా సార్లు తన ఇంటికి వచ్చి చెప్పగా సర్ది చెప్పి పంపించే వాడానీ ఒకసారి వెంకట్ లక్ష్మిని కొట్టి చేయి విరగొట్టి ఇంటికి పంపించగా దమ్మపేట పోలీస్ స్టేషన్లో బత్తుల శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత , మంచిగా చూసుకుంటామని కాపురానికి తీసుకెళ్లాడు. అతని ప్రవర్తన లో మార్పు రాలేదు. జులాయగా తిరుగుతూ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని అనుమానించి సుధా ఇంటికి పంపించేవాడు . తన కూతురు తన మనవడు కార్తీక్ 8 నెలలు తన ఇంటి వద్ద ఉన్నారు. తర్వాత శ్రీనివాసు పెద్ద మనుషులు తుమ్మల శేషు, ఎర్ర వసంతం, భట్టుల కుమార్ , హనుమంతరావు ల సమక్షంలో మంచిగా చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకెళ్లాడు. కొద్దిరోజులు మంచిగానే ఉండి తన అల్లుడగు శ్రీనివాస్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని తన కూతురు వెంకటలక్ష్మి అనుమానించి వేధించేవాడు. తన కూతుర్ని వదిలించుకోవాలని 2020 సెప్టెంబర్ 10న గొడవపడి నిన్ను చంపితే గాని నేను ప్రశాంతంగా ఉండలేను అని తన మనవడు కార్తీక్ ముందే గొడవ పడినాడు. అదే తెల్లవారి 11 సెప్టెంబర్ 2020 తెల్లవారుజామున 5:30 కు తన కూతుర్ని చంపాలని ఉద్దేశ్యంతో ఇంటిలోని పొడవైన కత్తితో గొంతు పై రెండు మూడు సార్లు మెడపై కొట్టగా తన కూతురు మంచంపైనే రక్తమడుగులో చనిపోయి ఉన్నదని చుట్టుపక్కల వారు తన మనవడు కార్తీక్ ఫోన్ చేయగా మణుగూరు పోలీసు వారికి 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కు నూరు సరితలపై ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం . ఏ.షుకూర్ కేసు నమోదు చేసుకొనగా ఆర్. భాను ప్రకాష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు అనంతరం 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కు నూరు సరితలపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించిన అనంతరం, ఇరుపక్షాల వాదం వాదనలు విని ఈరోజు బత్తుల శ్రీనివాస్ పైనే రుజువు కాగా, 498(ఏ) ప్రకారము మూడు సంవత్సరములు కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా మరియు, 302 భారత శిక్షాస్మృతి ప్రకారము జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని పేర్కొన్నారు. కుక్కునూరు సరితను నిర్దోషిగా విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్, లైజన్ ఆఫీసర్ ఏన్. వీరబాబు ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి. అశోక్ లు సహకరించారు.

## పాల్వంచలో ఘనంగా తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకలు



**పాల్వంచ జులై 24 నవభూమి ప్రతినిది:** బీజేపీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పుట్టినరోజు వేడుకల ను గురువారం అంబేద్కర్ సెంటర్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొని, తాండ్ర వినోద్ రావు ఆయురారోగ్యంతో పాటు రాజకీయ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ కార్యకర్తలు, అభిమానులు హాజరైన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపు కున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాండ్ర వినోద్ రావు ప్రజల కోసం కట్టుబాటుతో పనిచేస్తున్నారని, ఇలాంటి నాయకులు ప్రజలకు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్, నాళ్ళ సోమసుందర్, ముస్కు శ్రీనివాస రెడ్డి, పోడియం బాలరాజ్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బాలగాని గోపి, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, అలువల సందీప్, భూక్యా వెంకట్, దున్నపోతుల రాజు, మాదారపు లక్ష్మణ్, మాలోత్ ప్రశాంత్, వీరన్న, కాల్వ ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు

### పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పాల్వంచ జులై 24 నవభూమి ప్రతినిది:** బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా పాల్వంచ మండలం జగన్నాధపురం లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన కేటీఆర్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ పార్టీకి, ప్రజలకు చేసిన మంచిని కొనియడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, మల్లెల రవిచంద్ర, వై ఆర్ నాయుడు, మాజీ ఎంపీపీ సరస్వతి, తెలంగాణ సురేష్, చందు నాయక్ బ్రష్వ బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ చందు కంచర్ల రామారావు, సోను, శ్రీకాంత్, సరిత, ఉమా, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ రెడ్డి, హర్ష, మనోహర్, ఉమా చీరాల తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్న ప్రధానమంత్రి

# నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

■ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు



**తిరుమలయపాలెం నవభూమి జూలై 24:-** ప్రపంచంలో సంపన్నులైన ఆదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశ ప్రజలు పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. పిండిప్రోలు గ్రామంలో అనూష ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ పార్టీ గ్రామ కార్యదర్శి పులిగుజ్జు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన. ముఖ్య వక్తగా పాల్గొన పోటు రంగారావు మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలని ఇజ్రాయిల్ కు వంతపడుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పిరికిపందల వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశంలో ప్రశ్నించిన వారి అర్బన్ నక్సలైట్లని తప్పుడు కేసులు పెట్టి జైల్లో ఉంచటం. ఆపరేషన్ కగారు పేరుతోటి మావోయిస్టులను ఎన్కౌంటర్లు చేయటం దుర్మార్గం చర్యని ఇప్పటికైనా శాంతి చేర్చలు జరిపి ఎన్కౌంటర్ లాపాలని రంగారావు అన్నారు. దేశంలో బిజెపి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు ప్రజలకు మెరుగాన సదుపాయాలు కల్పిస్తానని మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలు మర్చిపోయిందని తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ లతో పాటు 420 హామీలను అమలు చేయాలని రంగారావు అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు. రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య. పాలేరు డివిజన్ కార్యదర్శి బందేల వెంకయ్య. రాయల రవికుమార్. కమ్మ కోమటి నాగేశ్వరరావు. రేపాకల శివలింగం. తిమ్మిడి హనుమంతరావు. పార్టీ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన. అరుణోదయ రాష్ట్ర నాయకులు ఆరంపల వెంకన్న. తదితరులు

# పివైఎల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పూనెం మంగయ్య

**గుండాల జులై 24 నవభూమి:** ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ మంగళవారం పాల్వంచ పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్ లో గుండాల మండలం నడిమిగూడెం గ్రామానికి చెందిన పూనెం మంగయ్య ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం మంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 40 శాతానికి పైన ఉన్నటువంటి యువత ఉద్యోగ ఉపాధ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఎంతోమంది యువకులు ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం నోటిఫికేషన్ వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వైద్యం పేదవారికి అందని ద్రాక్షలా ఉందని, వర్షాకాలం సంభవించడంతో అనేక వ్యాధుల బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ అన్ని సౌకర్యాలు పేద ప్రజలు కల్పించాలని వారు కోరారు. ఈనెల 27న హైదరాబాద్ పట్టణంలో జరిగే పివైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.



# కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ వార్షికోత్సవం







**రుద్రంపూర్ జులై 24 నవభూమి:** కొత్తగూడెం ఏరియాలోని ఆర్సిఓఏ క్లబ్ నందు డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 లో నిర్వహించిన వివిధ ఆటల పోటీల ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి మరియు రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు మరియు కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డెపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు మరియు డబల్యూపిఎస్%డ%జిఏ టీమ్ సభ్యులను అభినందించారు. అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించి మిస్టర్. కోల్ ఇండియాగా ఎంపికైన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్మెన్, జేవిఆర్ ఓసి. అలాగే ఈ.సుష్మా రాణి, జూనియర్ అసిస్టెంట్, ఎస్టేట్ డిపార్ట్మెంట్ 100 మీటర్స్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీలలో సిల్వర్ మెడల్స్ అలాగే 4.100 రిలే పోటీలలో కాంస్య మెడల్ కలిపి మొత్తం 4 మెడల్స్ సాధించినందుకు అలాగే పబ్లిక్ సెక్టార్ నందు అథ్లెటిక్ విభాగంలో పాల్గొనందుకు పి.పవన్ కుమార్ లను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అదేవిధంగా డెపార్ట్మెంటల్ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలకు మరియు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు కరీముల్లా, అభిలాష్, ఖలీల్ అహ్మద్, షేక్. షకీల్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ జె. రాంబాబు, జనరల్ కెప్టెన్ కె. నాగమోహన్, మరియు స్పోర్ట్స్ మెంబర్స్ సిహెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ. మహేశ్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# పోస్టులు పెంచి 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ డిమాండ్




**పాల్వంచ టౌన్ జూలై 24 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్ కు సంబంధించి కచ్చితంగా పోస్టులు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాల్వంచ లోని సిఆర్ భవన్ లో గురువారం సారిక అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి రెండవ ఏఎన్ఎం ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తోపాటు 100 శాతంగ్రాస్ శాలరీ ఇవ్వాలన్నారు. రెండవ ఏఎన్ఎం లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేసిన సమయములో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగం పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు పదవి విరమణ సమయంలో ఖాళీ చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన ఉద్ఘాటించారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టించి అరకోరా జీతాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక మరొకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆరోపించారు. 2021 వ సంవత్సరంలో పిఆర్సి అమలులోకి వస్తే ఇప్పటివరకు పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు. గత ప్రభుత్వ కాలంలో రెండవ ఏఎన్ఎంలు తమను బేషరత్ గా రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో వారు పోరాటం చేశారని, అది సాధ్యం కాదని అప్పటి ప్రభుత్వం తేల్చి చెప్పిన కారణంగా కనీసం 100 శాతం గ్రాస్ శాలరీ నైన ఇవ్వాలని కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తర్వాత కార్మిక నాయకులతో జరిగిన చర్చల్లో భాగంగా గ్రాస్ శాలరీ అమలు తీరుకొరకు త్రిసభ్య కమిటీని వేశారని, కానీ ఇంతవరకు దాన్ని అమలు చేయకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటి ప్రజా ప్రభుత్వమైనా స్పందించి వీలైనంత త్వరగా రెండవ ఏఎన్ఎం లకు 100 శాతం గ్రాస్ శాలరీని ఇవ్వాలని ఆయన కోరారు. పోస్టుల పెంచడంతో ఎక్కువమంది వీరే రెగ్యులర్ అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపి ఏఎన్ఎం ను మంజూరు చేయడం, యూపీఎస్సీలలో ప్రతి సబ్ సెంటర్ లో కాంట్రాక్టు ఏఎన్ఎం తో పాటు రెగ్యులర్ ఏఎన్ఎం ను నియమించడం ద్వారా మొత్తం 2000 పోస్టులు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఆయా పోస్టులను మంజూరు చేసి నియమంకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల నిరవధిక సమ్మె చేయాల్సి వస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి నారాటి ప్రసాద్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రెండో ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు, వేల్పుల మల్లికార్జున్, ఇట్టి వెంకట్రావు, అన్నారకు వెంకటేశ్వరరావు, రెండవ ఏఎన్ఎం ల సంఘం నాయకురాలు బానోతు ప్రియాంక, ఎట్టి సుమలత, కొమరం బాలనాగమ్మ, భూక్య జ్యోతి , వంకా పుష్ప ,పూసం సారిక. తుర్రం సమ్మక్క,స్వరాజ్య లక్ష్మి. కుంజా వీరభద్రమ్మ. బానోత్ వీరమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్




**అన్నపురెడ్డిపల్లి జులై 24 నవభూమి:** మండలంలోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందని ఎస్సై చంద్రశేఖర్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరం ఉంటే తప్ప వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ పోలీస్ స్టేషన్ 87126 82045 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్సై చంద్రశేఖర్ మండల ప్రజలను కోరారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు




**భద్రాచలం జూలై 24 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. భద్రాచలం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఐటీ మంత్రిగా కేటీఆర్ పనిచేసిన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తో పాటు అన్ని పట్టణ కేంద్రాల్లో పారిశ్రామిక రంగాన్ని భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినటువంటి ఘనత కేటీఆర్ దేనని సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పయనంలో ముందుకు తీసుకువెళ్లాలని భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా చెయ్యాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచల మండల కన్వీనర్ అకోజు సునీల్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, భద్రాచల మండలం నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, బి ఆర్ టి యు నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**ఆళ్ళపల్లి జులై 24 నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు) యూఎస్పీసీ నాయకులు జోగా రాంబాబు, ఇస్లావత్ హాథిరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయుల యొక్క అనేక రకాల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినా కానీ ప్రభుత్వం స్పందన కరువైందని ఖండిస్తూ మూడు దశల వారీగా పోరాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా 23, 24 తేదీలలో మండల స్థాయిలో ఎమ్మార్వోల ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం పంపించేందుకు వినతిపత్రాన్ని అందించామన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్స్, డిఏ లు, ఆర్థికపరమైనటువంటి అంశాలన్నీ వెంటనే పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సమస్యల మెమోరాండాన్ని ఎమ్మార్వో కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూ ఎస్ పి సి నాయకులు అగ్గి రామకృష్ణ,



భోజ్య, సురేష్, నాగేశ్వరరావు, రామయ్య, భావసింగ్, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు
- అత్యవసర సమయాల్లో డయల్ 100
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైం, నవభూమి, జులై 24:** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. వర్షాలతో పాటుగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఉరుములతో కూడిన వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు
సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించామని అన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలు



**ఏన్కూరు, నవభూమి,జూలై 24 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినంసందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి బానోత్ మదన్ లాల్ సతీమణి బానోత్ మంజుల మదన్ లాల్ ఆదేశాల మేరకు ఏన్కూర్ సెంటర్లో మాజీ జెడ్పిటిసి బాదావత్ బుజ్జి ఆధ్వర్యంలో గురువారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు . ఈ సందర్భంగా కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. వైరా నియోజకవర్గ ఇంచార్జ్ పదవికి బానోత్ మంజుల మదన్ లాల్ ని నియమించాలని మండలం నాయకులు కేటీఆర్ నీ కోరారు . ఈ కార్యక్రమంలో బాదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎం(డ్రాతి మోహన్ రావు, భూక్య బాలాజీ, భూక్య శివ, ఇంజన్ పుల్లయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, కొనకంచి కొండలరావు, కూరాకుల వెంకటేశ్వర్లు, మేడ వెంకట్, అజ్మీర రైలు, భద్రమ్మ,నర్మదా, అశోక్, కొండయ్య, ప్రసాద్, దుంపల వినోద్,గణేష్ బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరంతో వివాహిత మృతి



**తల్లాడ, నవభూమి, జులై 24:** తల్లాడ గ్రామంలో సొసైటీ ఆఫీస్ రోడ్డు నందు నివాసం ఉంటున్న శ్రీదేవి హెూమియో ఆసుపత్రిలో యోగా ఇన్స్ట్రక్టర్గా పనిచేస్తున్న ఆమెకు డెంగ్యూ జ్వరం తో చనిపోయింది ఆమె భౌతికకాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, హెూమియో సిబ్బంది, నివాళు లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. శ్రీదేవికి 10 సంవత్సరాల కుమార్తె ఉన్నది ఆమె కూడా డెంగ్యూతో బాధపడుతుంది ఖమ్మం హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉంది. తల్లి చనిపోయిన విషయం పాపకు తెలియదని కుటుంబీకులు వారి యొక్క బాధ కుటుంబీకులను,పరిసర ప్రాంత ప్రజలను కన్నీటి పర్వతం చేసింది.

## సైబర్ నేరస్థుడు అరెస్టు



**ఖమ్మం క్రైం నవభూమి జులై 24 :** హ్యూమన్ ట్రాఫికింగ్, మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మం కి చెందిన రిటైర్డ్ టీచర్ ని, బెదిరించి సుమారు 26 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు లక్కిరెడ్డిపల్లి గ్రామం, అన్నమయ్య ( కడప ) జిల్లా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ టీచర్ గారికి ఫోన్ లో హ్యూమన్ ట్రాఫికింగ్, మనీ లాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలు దఫాలుగా సుమారు 26 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ. 20 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన దామ విజయ్ కుమార్, వయస్సు 22 సం" లు అను వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ లోని, అన్నమయ్య జిల్లాలోని, లక్కిరెడ్డి పల్లి లో అరెస్టు చేసినట్లు, నిందితుడి ని సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి, రిమాండ్ కి తరలించారని తెలిపారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**దమ్మపేట జులై 23 నవభూమి:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల బీఆర్ఎస్ కమిటీ గురువారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. నాయకులందరితో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఇటీవలే ప్రమాదవశాత్తు మొద్దులగూడెం గ్రామికి చెందిన పార్టీ కార్యకర్త తంగెళ్లముడి పోలయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పార్టీ ఎన్నారై విభాగానికి చెందిన తన్నీరు మహేష్, దేవులపల్లి ప్రవీణ్, వెన్నెపల్లె రఘురాం(అశ్వారావుపేట బాబు మనవడు) పంపిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, మాజీ సర్పంచ్ నరసింహ రావు, అంకత ఉమా మహేశ్వరరావు, రావుల శ్రీను, జలగం వాసు, తుమ్మల లక్ష్మణ్ రావు, ఉపాధ్యక్షుడు గాజుబోయిన ఏసు, నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, కాశీని శ్రీను, బుడే, మహేష్, వల్లేపు నాగేశ్వరరావు, సాంబయ్య, గుమ్మడపు విష్ణు,అబ్దుల్ జిన్నా,









# విధులను నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు

■ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**గార్ల, నవభూమి, జులై 24:** ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉంటూ వైద్యశాలలకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించాలని, విధులను నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. గురువారం గార్ల మండలం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల, ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చెయడం తో పాటు రికార్డులు, ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి రోగులను గుర్తించి మందులు అందించి, రోగాలు సోకితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. సబ్ సెంటర్ల వారిగా ప్రతి ఒక్కరి వివరాలు సేకరించి ప్రతి నిత్యం పరిశీలన జరపాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. పశు వైద్యశాల ను సందర్శించి సీజనల్ వ్యాధుల నుంచి పశుసంపద కు ఏలాంటి ముప్పు వాటిల్లకుండా టీకాలు, వ్యాక్సిన్లు వేయాలని పశు వైద్యాధికారులకు సూచించారు. అనంతరం ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను



సందర్శించి విద్యా సౌకర్యాలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ పరిశీలించడం తో పాటు విద్యార్థుల విద్యాభ్యాస సామర్థ్యాన్ని పరీక్షించారు. పాఠ్యాంశాలను సారంగా బోధన చేయాలని, పాఠశాల ఆవరణ, భోజన, తరగతి గదులు, మలమూత్ర శాలలు పరిశీలించి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, అయా పాఠశాలల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆగ్రహం

**గార్ల, నవభూమి, జులై 24:** సమయ పాలన పట్టించుకోకుండా విధులను సక్రమంగా నిర్వహించని వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది పై మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. రవి రాథోడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గార్ల మండలం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా నివాసముంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎవరైనా విధులను నిర్లక్ష్యం చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు ప్రభుత్వ వైద్య శాలల్లో జరిగేలా గర్భిణీ స్త్రీలను చైతన్య పరచాలని, ఎవరైనా అబార్షన్లు ప్రోత్సాహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, ప్రజలకు



సోకుతున్న వ్యాధులను నియంత్రణ చేసేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి సారంగం, వైద్యులు రాజ్ కుమార్ జాదవ్, శివ, ప్రసాద్, సి హెచ్ ఓ సక్కుబాయి, హెచ్ ఈ ఓ లోక్యా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జూలూరుపాడులో ఘనంగా కేటీఆర్ జన్మ దిన వేడుకలు



**జూలురుపాడు, జూలై 24 (నవభూమి ప్రతినిధి):**–భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్) పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు గురువారం మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించాయి.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వైరానియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు హాజరయ్యారు.ఆయన కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే టి ఆర్ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి, ఆ తర్వాత ఏర్పడిన తెలంగాణ తొలి ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ పునర్నిర్మాణంలో అహర్నిశలు కృషి చేశారని కీర్తించారు.అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిష్ట పెంపొందించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చావా వెంకట రామారావు, చాపలమడుగు రామ్మూర్తి,లకావత్ హేమ్లా,భూక్యా దేవిలాల్ నాయక్,పోతురాజు రామారావు,ఇల్లంగి తిరుపతి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.మండల కేంద్రంలో జరిగిన మరో కార్యక్రమంలో మాజీ ఎం పి పి మూడ్ చిట్టిబాబు ఆధ్వర్యంలో కే టి ఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎదలపల్లి వీర భద్రం,దుద్దుకూరు నాగేశ్వర రావు,భూక్యా రాములు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 24:** భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కొనిజర్ల మండల తహసీల్దార్ ఎన్. అరుణ, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# టియుడబ్ల్యూజే జిల్లా మహాసభకు

# తరలి వెళ్లిన తిరుమలాయపాలెం ప్రెస్‌క్లబ్ సభ్యులు












**తిరుమలాయపాలెం నవభూమి జూలై 24:**–టీయూడబ్ల్యుజె ఐజేయు ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు వైరా అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో జరిగాయి.ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను... విస్మరించనని... ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని.... గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని... వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు బోడపాట్ల సతీష్, కొత్త వెంకన్న, పప్పుల సుధాకర్, పోలేపంగు వెంకటేశ్వర్లు, నవీలే బాబు, పోలేపొంగు వెంకన్న పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను... విస్మరించనని... ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని.... గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని... వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

# మీ సేవలో అదనపు రుసుం వసూలు చేస్తే కఠిన చర్యలు

## ■ అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం జిల్లా 24 నవభూమి ప్రతినిధి:** బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు,టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు. సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# టీయూజేఐజేయు నాలుగోసారి జిల్లా కమిటీ సభ్యులుగా పప్పుల శ్రీనివాసరావు ఎంపిక

## అంగరంగ వైభవంగా టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలు



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 24 :-** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాడేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు సంఘమేనని నాలుగవసారి జిల్లా కమిటీ సభ్యులుగా తీసుకున్నందుకు నూతన కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరాలో శబరి గార్డెన్ లో గురువారం జరిగిన టి యు డబ్ల్యూ ఐ జే యు జిల్లా నాలుగో మహాసభల్లో నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా ఏనుగు వెంకటేశ్వరరావు కార్యదర్శిగా మైస పాపారావు తో పాటు సుమారు 30 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోగా తిరుమలాయపాలెం మండలం నుండి సీనియర్ పాత్రికేయులు మనం పేపర్ పత్రిక విలేకరి పప్పుల శ్రీనివాసరావు కమిటీలకు తీసుకోవడం ఎంతో సంతోషదాయమని నూతన కమిటీ ఎలాంటి బాధ్యతల అప్పగించిన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు టీయూడబ్ల్యూజే ఐజేయులో నాలుగోసారి ఎంపిక చేసేందుకు కృషి చేసిన మండల పత్రిక విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం జిల్లా కమిటీతో చర్చించి వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు వేరేలో జరిగిన జిల్లా మహాసభలక తిరుమలాయపాలెం నుంచి భారీ ఎత్తున విలేకరులు మహాసభకు వెళ్లి విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# నేటి యువతరానికి మార్గదర్శకుడు కేటీఆర్

## బిబిఆర్ఎస్ యువ నేత కొప్పుల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 24:**-కంప్యూటర్ యుగంలో నేటి యువతరానికి మార్గదర్శకుడు కల్వకుంట్ల తారక రామారావు అని భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు గురువారం కేటీఆర్ జన్మదినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన తిరుమలాయపాలెం గ్రామంలో కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు ఈ సందర్భంగా కార్యకర్తలు నిర్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి హాయంలో ఐటీ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ యువతకు ఆదర్శంగా నిలిచారని ఆయన వేసిన ఆనాటి సేవలను గుర్తు చేశారు ప్రతి యువజన నాయకుడు ఆయన ఆదర్శంగా తీసుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐటీ మినిస్టర్ గా ఉన్న కేటీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ నలుమూలల తెలిసేలా చేశాడని ఆయన గుర్తు చేశారు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా కేటీఆర్ అవుతారని ఆయన జోస్యం చెప్పారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా యువకులు పార్టీ నిర్మాణంలో పాలుపంచుకొని రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు భారత రాష్ట్ర సమితి గెలుపొందే విధంగా ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనువాద భావజాలానికి వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలి

**గార్ల, నవభూమి, జులై 24:** దేశ వ్యాప్తంగా ఇటీవల కాలంలో మహిళ లపై జరుగుతున్న హింస,వేధింపులు,కేంద్ర ప్రభుత్వ మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ఐద్వా చేసే పోరాటాల్లో మహిళలు భాగస్వాములు కావాలని ఐద్వా మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష్య,కార్యదర్శులు కందునూరి కవితా, గాడిపల్లి ప్రమీలలు పిలుపునిచ్చారు. గార్ల మంగపతిరావు భవనంలో ఐద్వా 8వ మండల మహసభ తాళ్లపల్లి రమా అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరిగే హత్యలు, అత్యాచారాలు, నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, రోజు రోజుకు మహిళలు, వృద్ధులు, చిన్నారులపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సమాజంలో అశ్లీలతపై విస్తృతమైనటువంటి పోర్న్ వీడియోలు విడుదల చేస్తూ విదేశీ సంస్కృతిని, దేశంలో విస్తృత ప్రచారం చేస్తున్న తీరు, నేటి యువత అటువంటి అశ్లీలతకు బానిసలుగా మారి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతూ హత్యల పెరుతున్న, నేటి సమాజంలో చట్టాలు అమలు చేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ప్రతి మహిళ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సమాజంలో పురుషాధిక్యత ఉన్న నేటి సమయంలో మహిళా శ్రమను చిన్నచూపు చూస్తూ వారి హక్కులకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలపై ఐద్వా నికరంగా




పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.సమానత్వం, స్త్రీ విముక్తి సాధన కోసం ఐక్య పోరాటాలు చేస్తూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఐద్వా అధ్వర్యంలో భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు మహిళలు సన్నద్ధం కావాలని కోరారు. ఈ మహాసభల్లో ఐద్వా మండల అధ్యక్ష,కార్యదర్శులు అలవాల సత్యవతి,మల్లెల నాగమణి, జిల్లా నాయకులు మౌనిక, భాగ్యమ్మ, మాజీ ఎంపిటిసి వి.పద్మ,జి.వాణి,కె.కళ్యాణి, డి.బుజ్జి,కె.సుజాత, నాగమణి,ఉమావతి, ఝాన్సీ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు: యువతకు ఆదర్శంగా ఆయన జీవితం

- బిబిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 24**-ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . అనంతరం ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, కేటీఆర్ గారి దీర్ఘాయుష్కుడై ప్రజల సేవలో చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భాషబోయిన వీరన్న మాట్లాడుతూ "కేటీఆర్ తెలంగాణ ఐటి రంగానికి బ్రాండ్ అంబాసిడరనీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపి యువతకి మార్గదర్శకుడన్నారు. ఉన్నత పదవిని వదిలి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన రాజకీయ దురంధరుడు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు రామాయణంలో రాముడు చేసిన పరిపాలనలాగే, తెలంగాణలో రామరాజ్యం కోసం కేటీఆర్ నిస్వార్థంగా కృషి చేశారని గుర్తు చేశారు ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు గారు, చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్,





మేకలతండా మాజీ సర్పంచ్ బోడ హైమావతి, బీరోల మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగన్న, జక్కుల వీరన్న, వేల్పుల సైదులు, ఎస్.కె పాషా, గంట కృష్ణ, బిఖ్య,బద్రు, కొలిచలం శ్రీను, సత్యనారాయణ,మోహన్,కొప్పుల ఉపేందర్ రెడ్డి, సంకీర్తన రెడ్డి, బాలకృష్ణ గౌడ్, కొప్పుల శ్రీనివాస్, రమేష్ , పులకాని చంటి,తనై ప్రకాష్, లపంగి రాములు, దారావత్ పంతులు, భాను రమేష్ , అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# నాచారం ఆలయలో ఘనంగా హోమ పూజలు

- పూజల నిర్వహించిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మొగిలి శ్రీనివాసరెడ్డి, అనిత ,దంపతులు.
- జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

**ఏనుకూరు, నవభూమి, జులై 24** : మండల పరిధిలోని నాచారం సమీపంలో వేంచేసియున్న శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారి 23వ తీరు నక్షత్ర వేడుకలను గురువారం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు మేలుకొలుపు ,సుప్రభాత సేవ, 5:30 గంటలకు ఆరాధన, సేవా కాలం, నివేదన, మంగళ శాసనం, 8 గంటలకు విశ్వకేశానారాధనపూజ, పుణ్యవచనము, రక్షాబంధనం, కలశ ఆవాహనము, ఉదయం 10 గంటలకు మూలమూర్తి, ఉత్సవ ఆరంభం 108కలశాలతో అభిషేకం, అమ్మవారికి నూతన వస్త్ర సమర్పణ అలంకరణ, అష్టలక్ష్మి సహిత మూల మంత్రం హోమం, తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మొగిలి శ్రీనివాసరెడ్డి, అనిత దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు



స్వామివారి తిరు నక్షత్ర వేడుక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు , శ్రీనివాస ఆచార్యులు, సత్యనారాయణ ఆచార్యులు, అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నవభూమి



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం జిల్లా 24 నవభూమి ప్రతినిధి:** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలుశిక్ష

### రూ. 2,00,000/- జరిమానా

**ఖమ్మం క్రైం, నవభూమి, జులై 24** : ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికను మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందుతుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు లక్షల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె.ఉమాదేవి గురువారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2023 ఆగస్టు 15 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన కూసుమంచి మండలం ధర్మతండా గ్రామానికి చెందిన నిందితుడు బానోతు రాములు (50సం,) మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కూసుమంచి పోలీస్ స్టేషన్ లో పోస్కో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఇశ్రాత్ వాదించారు. విచారణ అధికారులు.అప్పటి ఏసీపీ భాస్వరెడ్డి , ప్రస్తుత ఏసీపీ తిరుపతి రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి, కోర్టు కానిస్టేబుల్ గోపికృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హెూంగార్డు చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఇశ్రాత్ వాదించారు. విచారణ అధికారులు.అప్పటి ఏసీపీ భాస్వరెడ్డి , ప్రస్తుత ఏసీపీ తిరుపతి రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి, కోర్టు కానిస్టేబుల్ గోపికృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హెూంగార్డు చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మోడల్ స్కూల్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరి

**కారేపల్లి, నవభూమి , జూలై 24:** కారేపల్లి మోడల్ స్కూల్ ను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాన సందర్శించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యాలయంలో తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంధాలయం, వంటగదులను ఆమె తనిఖీ చేశారు. మోడల్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ తరగతి గదులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యార్థులతో మాట్లాడారు. కంప్యూటర్ నాలెడ్జిని పరీక్షించారు. ల్యాబ్ నిర్వాహణతీరు పట్ల ప్రసంశలు కురిపించారు. ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ ను అభినందలతో ముంచెత్తారు. మోడల్ స్కూల్‌లో అవసరాలను గుర్తించి వెంటనే వాటిని సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. సైన్స్ ల్యాబ్, గ్రంధాలయను పరిశీలించి వాటి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. పరికరాలు బయట కనిపించకుండా ఉండటాన్ని గమనించారు. పరికరాలు విద్యార్థులకు కనబడేలా ఉంచాలని సూచించారు. గ్రంధాలయంలో విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచే మరిన్ని పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడిగే స్థలంలో ఫ్లోరింగ్ టైల్స్ పగిలి ఉండటాన్ని గమనించి వాటిని వెంటనే మరమ్మత్తులుచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ పీఎం శ్రీ మోడల్ స్కూల్ పథకం క్రింద మోడల్ స్కూళ్లలో గ్రంధాలయాలు అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పీఎంశ్రీ మోడల్ స్కూల్ పథకంలో 116 పాఠశాలలో ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. దీనిలో లైబ్రరీ



గ్రాంట్స్‌తో గ్రంధాలయాల అభివృద్ధి, విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు, మ్యాగజైన్లు పిల్లలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట పాఠశాల విద్యాడైరక్టర్ నవీన్‌నికోలస్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, శిక్షణా కలెక్టర్ స్వరూప్‌శర్మ, అడిషనల్ డైరక్టర్ రాజీవ్, సమగ్రశిక్షా జాయింట్ డైరక్టర్లు మదన్‌మోహన్, వెంకటనర్సమ్మ, వరంగల్ ఆర్జేడీ సత్యనారయణరెడ్డి, డీఈవో సామినేని సత్యనారాయణ, తహశీల్దార్ అనంతరుల రమేష్, ఎంఈవో దుగ్గిరాల జయరాజు, ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆర్ఐ సామినేని నర్సింహరావు, మోడల్ స్కూల్ ఏఎంవో మంజరి, సెక్రోటోరియల్ అధికారి రామకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ ఇలియేట్, కస్తూర్బా ఎస్వో ఝాన్సీ సౌజన్య, ఏఈ లు నాగయ్య, రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని ఇచ్చే క్రీడలు

- **జిల్లా క్రీడల అధికారి యం.పరంధామరెడ్డి**
- **క్రీడలతో పాటు చదువులో రాణించాలి**
- **జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర రెడ్డి**
- **జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్‌ను అభినందించిన డి.వై.ఎస్.ఓ**

**పాల్వంచ టౌన్ జూలై 24 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసాని మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టాపు రాధాకృష్ణ అధ్యక్షతన జిల్లా చీఫ్ కోచ్ పి నాగేందర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ను జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం.పరాధామరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఒలింపిక్ జెండా ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయిలో చాంపియన్లు గా నిలవాలని, చిన్న వయస్సు నుండి పిల్లలను క్రీడల పట్ల ఆసక్తి కలిగి తల్లితండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులను అభినందించారు. క్రీడా స్ఫూర్తితో ఛాంపియన్లగా నిలిచి జిల్లాకు మంచి పేరు తెవాలని కొరారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర రెడ్డి మాట్లాడారు. జోరున వర్షం కురుస్తున్న క్రీడా పోటీలను జిల్లా నలుమూలల నుండి 600 మంది అథ్లెటిక్స్ పాల్గొన్నారు. క్రీడాకారులకు తన వంతు కృషిప్రోత్సాహకాలను అందించటానికి ఎప్పుడు ముందు ఉంటానని ఆయన హామీఇచ్చారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కే మహేందర్ మాట్లాడుతూ ఈ పోటీల నుండి 40 మంది అథ్లెటిక్స్ ను ఎంపిక చేసి ఆగస్టు 3 తేదీన హన్మకొండ లో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ఆగస్టు 7వ తేదీన జనగాం లో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలకు పంపుతామని తెలిపారు. పాల్వంచ మండలం కిన్నెరసాని సబ్ ఇనస్పెక్టర్ సురేష్ మాట్లడుతూ ఒక జిల్లాఅథ్లెటుఅంతర్జాతీయ,జాతీయ స్థాయి పతకాలు సాదించటం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు గుర్తింపొవస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆదివాసి సమితి అధ్యక్షుడు పూనెంకృష్ణ దొర మాట్లడుతూ జిల్లాలో గిరిజన బాలబాలికల క్రీడ పాఠశాలలలో ప్రతిభ నైపుణ్యం క్రీడా స్ఫూర్తి కలిగి ఉన్నారని వారిని క్రీడల వైపు నడిపించాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ను కొరారు. అనంతరం పోటిలలో విజేతలకు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసాని ప్రధానోపాధ్యాయులు లొడిగా రామారావు, క్రీడా పాఠశాల ఫీజికల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు బహుకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ కోచ్ లు, జన్ను గిరి ప్రసాద్, డి.మల్లికార్జున, కిన్నెరసాని క్రీడా పాఠశాల కోచ్ ప్రసాద్, నాగరాజు, శ్వేత, ఎర్రయ్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిన్నెరసాని క్రీడా పాఠశాల పి ఈ టి దొడ్డ అంజయ్య, వార్డెన్ పోలెబోయిన వెంకటేశ్వర్లు, బాలు నాయక్, గంగారం ఫిజికల్ డైరెక్టర్ బుగ్గ వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల పిడిలు, పిఈటి లు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**ఎరుపాలెం,నవభూమి,జూలై 23**: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంనందు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కేక్ కట్ చేశారు.అనంతరం స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శీలం కవిత,మండల కార్యదర్శి యన్నం శ్రీనివాస రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు మల్లికార్జున రెడ్డి,కృష్ణారావు, మాజీ సర్పంచులు గోపాలరావు,కృష్ణా రెడ్డి,తిరుపతి రావు,బుర్ర నరసింహారావు తదితర పార్టీ ముఖ్య నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

## మణుగూరు ఆర్టీసీ డిపోలో సంబరాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు జులై 24 నవభూమి ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా గా 200 కోట్ల మహిళ ప్రయాణికులు ప్రయాణించడం జరిగిందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మణుగూరు డిపోలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఆ పథకం ద్వారా 200 కోట్ల మహిళ ప్రయాణం చేయడం జరిగినది. వారికి 6,680 కోట్ల రూపాయలను ప్రభుత్వం అందజేయడం ద్వార ఆర్టీసీ ఈనాడు ఉన్నది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే అని ఘంటాపథంగా చెప్పగలను అని అన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కట్టబడి ఉన్నదని, ప్రతి ఒక్క మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిడబ్ల్యు లెనినా మేడం మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమాన్ని కల్పిస్తుందని మహిళలందరూ ప్రభుత్వ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మణుగూరు డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు కోటి 15 లక్షల మంది మహిళా ప్రయాణికులను మన మణుగూరు డిపో ద్వారా ప్రయాణించడం జరిగిందని, ఈ సందర్భంగా ఆర్టీసీ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థినిలకు ఐదుగురికి బహుమతులు ఇవ్వడం అలాగే బస్సులలో నిత్యం ప్రయాణం చేస్తున్న ఐదుగురు మహిళా లను ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం చేయించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా మణుగూరు ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీడీవో తేలూరి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, మణుగూరు ఏపీఎం అహమదుల్లా, ఇంకా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## ఉద్యోగ సంఘాల నిర్వహించే హక్కుల పోరాటంలోకి రావాలి

### ■ స్థానిక తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



**భద్రాచలం జూలై 24 నవభూమి ప్రతినిధి:** ప్రతి ఆరు నెలలకు ఒక మారు డిఏ మంజూరు, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నూతన వేతన స్కేల్స్ అమలు, ఉద్యోగ విరమణ అయిన ఉద్యోగికి పాత పెన్షన్ అమలు, వెంట వెంటనే ఆర్థిక లాభముల చెల్లింపులు లాంటి హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, ఇట్టి హక్కులను పరిరక్షించుకోవడానికి మిగతా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు యూఎస్పిసి నిర్వహించే పోరాటాలలో కలిసి రావాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం రామాచారి లు కోరారు. యూఎస్పిసి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా తాహసిల్దార్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ. పోరాటాలు లేకుండా ఏ సమస్య పరిష్కారం కాదని, రాయితీలు సౌకర్యాలు ఏ ప్రభుత్వం ఆయాచితంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గుర్తించాలని అన్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న పాలకులు కూడా విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని, ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షించే విధంగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి పరచడం లేదని, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలకు ఊతం ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ, గిరిజన సంక్షేమ, గురుకుల, మోడల్, సమగ్ర శిక్ష, ఎయిడెడ్ మేనేజ్మెంట్లలోని విద్యారంగ సమస్యలను అందులో పని చేస్తున్న ఉపాధ్యాయుల, సి ఆర్ టి. సి ర్ పి.ల సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను ప్రత్యేకించి రిటైర్డ్ అయిన చనిపోయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే.శ్రీనివాసరావు మండల కార్యదర్శులు కేఎం కరుణకుమార్, కె.సైదులు బి.శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

### ■ కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం జిల్లా 24 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు,గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

## మంజులమదన్‌లాల్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుక



**కారేపల్లి, నవభూమి , జూలై 24**: తెలంగాణ రాష్ట్ర యువతకు మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గనిర్దేశకులు అని బీఆర్ఎస్ వైరా నియోజవర్గ ఇంచార్జ్ వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకను గురువారం దివంగత మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ స్వగృహాలో బానోత్ మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణిచేశారు. ఈసందర్బంగా బానోత్ మంజులమదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నింపారని, తెలంగాణ ఐటీ అభివృద్ధి ఎనలేని కృషి చేసి ఐటీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని ప్రశంసించారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగనుందన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణతల్లివిగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకను జరిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్ నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ ఎంపీటీసీ జడల వసంత, తెలంగాణ ఉద్యమ నాయకుడు జడలు వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, మైనారిటీ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, బీసీ సెల్ నాయకులు పేర్ని వెంకటేశ్వర్లు, నాయకులు డొంకెన రవీందర్ గౌడ్, మణికొండ నాగేశ్వరావు, మాజీ సర్పంచ్‌లు అజ్మీర నాగేశ్వరరావు, జర్పుల హచ్చు నాయక్, బానోత్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి జులై 24 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన వెంకటేశ్వర్లు, భారత రాంబాబు, కొత్తూర్ వెంకటేశ్వరావు, చల్ల రాంబాబు, వీరబోయిన అప్పారావు, భూపతి నరసింహారావు, నర్సారెడ్డి, వడ్డే సత్యం, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో కేటీఆర్ రాజకీయంగా మంచి ఉండాలని కోరుకున్నారు. అలాగే మార్రిగూడెం గ్రామం యువత అధ్యర్వయంలో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన బాలాజీ, కళంగి లక్మనరావు, సత్యం, సి హెచ్ నరేష్, ఈశ్వర్ కుమార్, బాలాజీ, చిన్న కృష్ణ, వెంకటేశ్వవు, వేణుగోపాలరావు, శ్రీను, గోపిరాజు, వంశి, వారు మాట్లాడుతూ యువతకి ఆదర్శం కేటీఆర్ అని కొనియాడారు.








## తాండ్ర వినోద్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన భూక్యారమేష్



**జూలురుపాడు, జూలై 24 (నవభూమి ప్రతినిధి):**-ఖమ్మం జిల్లా బీజేపీ నాయకులు తాంద్ర వినోద్ రావు జన్మదిన సందర్భంగా బి జె పి పార్టీ మండల అధ్యక్షులు భూక్యా రమేష్ ఖమ్మంలో ఆయనను కలసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఆయన తో పాటు బి జె పి యువ మోర్చా అధ్యక్షుడు గూగులోత్ రాంబాబు,ప్రధాన కార్యదర్శులు నిమ్మటూరి రామారావు,భూక్యా శ్రీను,గిరిజన మోర్చా అధ్యక్షుడు భూక్యా రవి, కార్యదర్శి గూగులోత్ బాబులాల్,నవీన్,రవీందర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల రహదారులను పూర్తి స్థాయిలో నిర్మాణం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- గ్రామాల లింక్ రోడ్లన్ని పూర్తి చేస్తాం
- ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు రహదారుల నిర్మాణ పనుల శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 24:** గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణాలన్ని పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గోళ్లపాడు నుండి రామన్నపేట వరకు 352 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, పల్లెగూడెం - మంగళగూడెం ఆర్‌బి రోడ్డు నుండి ఊటవాగు తండా వరకు 75 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పునఃనిర్మాణం పనులకు, మంగళగూడెం నుండి సర్వే నెం. 272 వరకు 165 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణం, కొత్తూరు నుండి లకావత్ తండా వరకు 220 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో బురద లేని అంతర్గత రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా కొనసాగిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేశామన్నారు. ఒక్కొక్క విడతులుగా ఇంక మూడు విడుతలుగా ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవ్వరు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎన్నో కార్యక్రమాలు అమలుచేసి, అర్హులకు అందజేస్తున్నామని, ఇంకనూ చేయాల్సివుందని, ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, డిఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.










## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**కొత్తగూడెం జిల్లా 24 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ ల ఆధ్వర్యంలో పాల్వంచలోని పూర్ణ హొటల్ ప్రాంగణంలో, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్,మంతపురి రాజు గౌడ్ లు మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నుండి బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ఆయనకు వెన్నంటి ఉండి నిత్యం అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు మున్సిపల్ శాఖ, ఐటీ శాఖల మంత్రిగా పనిచేసి దేశంలోనే తెలంగాణను ఐటీ రంగంలో అగ్రభాగాన నిలబెట్టారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికలలో వాగ్దానం చేసినటువంటి 6 గ్యారంటీలు, 420 హామీలను 20 నెలలు గడిచిన అమలు చేయకపోవడంతో నిత్యం ప్రజాక్షేత్రంలో నిలదీస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతిక్షణం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులకు నిద్ర లేకుండా చేస్తున్నారని ఒకపక్క కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాటం చేస్తూ మరోపక్క బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, కాలేరు సింధు తపస్వి, జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, పాల్గొన్నారు.

# రేమిడిచర్లలో విద్యుత్ నూతన లైను ఏర్పాటు



**ఎర్రుపాలెం,నవభూమి,జులై 23:** మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో నాణ్యమైన విద్యుత్ అందించే విధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో నూతన విద్యుత్తు లైను ఏర్పాటుకుపనులు ప్రారంభించారు. ఎర్రుపాలెం సెక్షన్ పరిధిలో గల రేమిడిచర్ల గ్రామానికి 28 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి కొత్త స్తంభాలను ఏర్పాటుచేసి నూతన లైన్ పనులను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గురువారం ప్రారంభించా రు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు,గృహ వినియోగదారులకు ఎటు వంటిఇబ్బందిలేకుండా24గంటలవిద్యుత్తును అందిస్తుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,విద్యుత్ డిఈ శ్రీనివాసరావు,ఏఈ అనూష,నాయకులు వెజెండ్ల సాయికుమార్,శీలం శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి శ్రీను,అనుమోలు వెంకట కృష్ణ రావు,కంచర్ల వెంకట నరసయ్య,కడియం శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్,గుడేటి బాబురావు,దేవరకొండ రాజీవ్ గాంధీ, ఏడు కొండలు,మంద కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణాలు పంపిణీ చేసిన అధ్యక్షులు కృష్ణారెడ్డి



**ఎరుపాలెం,నవభూమి,జులై 23:** మండల పరిధిలోని రాజుపాలెం ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘ పరిధిలో గల రైతులకుసొసైటీఅధ్యక్షులువెన్నపూస కృష్ణారెడ్డి గురువారం రుణాలను పంపిణీ చేశారు.మండల కేంద్రమైన ఎర్రుపాలెం డిసిసిబిబ్యాంకు నందు 23 మంది రైతు లకు గాను 20లక్షల రూపాయల రుణా లను సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,బ్యాంక్ మేనేజర్ దివ్య సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషియర్ మౌనిక,జానీ,సంఘ సీఈవో బొగ్గుల శివారెడ్డి,కుంపటి శ్రీని వాసరావు,సొసైటీ సిబ్బంది మురళి, రమణారెడ్డి,బ్యాంకు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**మేడ్చల్- జూలై 24:(నవభూమి ప్రతినిధి)**గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రారంభమైన లైఫ్స్పాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శివరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 300 మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నట్టు లైఫ్స్పాన్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది, ఇందులో థైరాయిడ్ , యూరిక్ యాసిడ్, లిపిడ్ ప్రొఫైల్, బిపి షుగర్ వంటివి ఉచితంగా నిర్వహించినట్టు వారు తెలిపారు,ఈ సందర్భంగా లైఫ్స్పాన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కుమార్,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సురేష్ రాజు , మాట్లాడుతూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, అలాగే మున్సిపల్ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ అద్భుతంగా స్పందించారని అన్నారు, 300కు పైగా మంది ఈ ఉచిత వైద్య చుకున్నారని, వారికి డాక్టర్లు సలహాలు అందించడం జరిగిందన్నారు,

# దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి

- ప్రజా ఉద్యమానికి నా జీవితం అంకితం
- కొత్తగూడెం గొంతుకనవుతా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- పట్టణంలో భారీ ర్యాలీ - ఎరుపెక్కిన గూడెం వీధులు

**కొత్తగూడెం జిల్లా 24 నవభూమి ప్రతినిధి:** దేశప్రజల మనుగడుకు కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు నృత్యాలతో అలరించారు. పట్టణంలోని అన్ని కార్మిక వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తగూడెం వీధులన్నీ ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సభా ప్రాంగణం వద్ద అరుణ పతాకాన్ని కూనంనేని ఆవిష్కరించిన అనంతరం అమరులకు నివాళ్లర్పించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఈ ప్రాంతంతో 45 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో అనేక ఆటుపోట్లు చవిచూసి ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కమ్యూనిస్టు ఐఖ్యబలంతో అనేక కాలనీలను నిర్మించామని, ఇప్పుడు ఆ కాలనీల్లో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు నా పై ఉన్న ప్రేమానురాగాలకు కట్టుబడి ఉంటాని, తనపై నమ్మకంతో ఎంఎల్ఎస్ఐగా రెండు పర్యాయాలు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కేంద్రంలోని నరేద్రమోడి సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, వాటిని తప్పికొట్టాలన్నారు. మోడిపాలకు వ్యతిరేకంగా ఈనెల 9న ఇచ్చిన సమ్మె పిలుపు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే అంశమని, వేలాది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని చెప్పారు. ఓట్ల రాజకీయాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రశ్నించేవారిని జైళ్లలో పెడుతూ ఇడి, సిబిసిఐడి పేరిట దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో అతితక్కువ శాతం ఓట్లు వచ్చిన వారే పాలిస్తున్నారని, ఎన్నికల్లో దామాషా పద్దతిలో ఓట్లను లెక్కించి దాని ప్రకారమే పదవులు ఇవ్వాలన్నారు. కొత్తగూడెం పూర్తిగా పారిశ్రామిక ప్రాంతమని, ఇక్కడి అనేక మంది కార్మికులు జీవనం సాగిస్తుంటారని, కార్మికుల శ్రేయస్సుకు కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు మార్గం సుగుమమైందన్నారు. కాలనీలు, తండాలు, బస్తీల్లో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నామని, అందుకు పనులు కూడా సాగుతున్నాయన్నారు. పలు రకాల నిధులను తెప్పించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో జరగబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీని అగ్రభాగాన నిలిపి కొత్తగూడెంలో ఎర్రజెండాను మరోసారి ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. సిపిఐ పోరాటాల ఫలితంగా 1 లక్ష 50 వేల ఎకరాలకు పోడు భూములకు పట్టాలొచ్చాయని, ఎంతో కాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కలను త్వరలో నెరవేరుస్తామని, ఇప్పటికే స్థల సమీకరణ జరిగినందున దానిని వీలైన పద్దతిలో ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిజానికి అంతంలేదని, ఎర్రజెండా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటుందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం చిరస్మరణీయంగా ఉందని, రాబోయే వందేళ్లపాటు పేదల పక్షానే పోరాటాలు చేస్తుందని చెప్పారు. స్థానిక ఎన్నికల సమరానికి ప్రతీ కమ్యూనిస్టు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాసరావు, రమణమూర్తి, వంగా వెంకట్, లక్ష్మీ పతి, వీరస్వామి, కందుల భాస్కర్, గెద్దాడ నగేష్, కరీష రత్నకుమారి, గడ్డం రాజయ్య, లక్ష్మీ, భాగం మాధవరావు, దారా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు ఈసఫ్, మాచర్ల శ్రీనివాస్, చారీ, విజయ్, మునిగడప పద్మ, ధర్మరాజు, నెరేళ్ల రమేష్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.











# బనిగండ్లపాడులో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం,నవభూమి,జులై 23**:మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా నందు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బుంగ గోపాల కృష్ణ,గ్రామ కమిటీఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.

నాయకులు, కార్యకర్తలు ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో బండారు వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ కృష్ణారెడ్డి,లక్కిరెడ్డి అప్పిరెడ్డి,శీలం సురేందర్ రెడ్డి,దుద్దుకూరు ఆదినరసింహ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తారక రాముడి జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట టౌన్ జూలై 24 నవభూమి:**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి,కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సత్య సాయి ఫంక్షన్ హాల్ లో నాయకులందరితో కలిసి మాజీ ఎమ్మెల్యే మెచ్చా కేక్ కట్ చేశారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో పేషంట్ లకు బ్రెడ్,ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ జడ్పిటిసి జూపల్లి రమణ రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ ఫణీంద్ర, మోహన్ రెడ్డి,కాసాని చంద్ర మోహన్, సంక ప్రసాద్, తాడేపల్లి రవి, గూడవర్తి వెంకటేశ్వరరావు, వగ్గేల పూజ, సున్నం నాగమణి, మాజీ సర్పంచ్ నారం శేఖర్, జ్యోత్స్న, భూక్యా ప్రసాద్ డాక్టర్, శ్రీరామ మూర్తి, సత్యవరపు సంపూర్ణ, బిర్రం వెంకటేశ్వరరావు, తుంపాటి రమేష్, చిప్పనపల్లి బజారయ్య, శ్రీను, మోటూరి మోహన్, సోమాని రాజా రమేష్, గోవిందు, అమీర్, కృష్ణ, ఆళ్ల రాంబాబు, పానుగంటి లక్ష్మణ్ రావు, కలపాల సురేష్, బాలి కిరణ్, చరణ్, ఏసు, భారత, తదితరులు ఉన్నారు.







## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీలు వద్దిరాజు,బండి,దీవకొండలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 24:-**భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు,పార్థసారథి రెడ్డిలు ఢిల్లీ నుంచి గురువారం రాత్రి హైదరాబాద్ చేరుకుని పార్టీ కార్యనిర్వహాక అధ్యక్షులు,మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్‌ల ఆధ్వర్యంలో





**పాల్వంచ జులై 24 నవభూమి ప్రతినిది:** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ ల ఆధ్వర్యంలో పట్టణం లోని పూర్ణ హెూటల్ ప్రాంగణంలో, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ఘనంగా నిర్వహించి కేకులు కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్, మంతపురి రాజు గౌడ్ లు మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ, కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ఆయనకు వెన్నంటి ఉండి నిత్యం అలుపెరుగని ఉద్యమాలు చేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సరాలు మున్సిపల్ శాఖ, ఐటీ శాఖల మంత్రిగా పనిచేసి దేశంలోనే తెలంగాణను ఐటీ రంగంలో అగ్ర భాగాన నిలబెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికలలో వాగ్దానం చేసినటువంటి 6 గ్యారంటీలు, 420 హామీలను 20 నెలలు గడిచిన అమలు చేయకపోవడంతో, నిత్యం ప్రజాక్షేత్రంలో నిలదీస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతిక్షణం పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులకు నిద్ర లేకుండా చేస్తున్నారని, ఒక పక్క కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాటం చేస్తూ, మరో పక్క బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కెటిఆర్ పట్టుదల, కార్య దక్షత చూసి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనను అనుసరించాలని, 2029లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పార్టీని అధికారంలోకి తెచ్చే వరకు ఆయన విశ్రమించరని, ఆయనతోపాటు మనమంతా కలిసి నడవాలని, రాబోయే రోజుల్లో కేటీఆర్ ఇంకా ఉన్నతమైన స్థానంలో ఉండి ఇంకా అత్యున్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, కాలేరు సింధు తపస్వి, జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్, ఉప్పెర్ల పుల్లారావు, కాంపాటి ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర (రవి), పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, కుమ్మరి కుంట్ల వినోద్, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, దరిమెళ్ళ మురళీకృష్ణ, నయీమ్, అబ్దుల్, మధు, యశ్వంత్, గిరి, భార్గవ్, సాయిరాం, ఉమామహేష్, నాగ, వంశీ, హుస్సేన్, జంపన్న, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేయూత






**కుత్బుల్లాపూర్ - జూలై 24:**(నవభూమి ప్రతినిధి)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా బహదూర్ పల్లి లోని కెఎం.పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సౌజన్యంతో నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకుల ద్వారా వొకేషనల్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ ను కట్ చేసి, కళాశాల ఆవరణలో చెట్లను నాటి కేటీఆర్ కి జన్మదినశుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ ను కేంద్ర బిందువుగా అభివృద్ధి పరిచి పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చి ప్రపంచపటంలోనే హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ తెచ్చిన నాయకులు కేటీఆర్ ని, కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలుమరెన్నోజరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నాయకులు సగ్గిడి పద్మా రావు, సత్యనారాయణ, మురళీ, దామోదర్, నారాయణ రావు, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్

# పంపిణీ చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:**సీనియర్ కాంగ్రెస్ నాయకులు,హెచ్ బి కాలనీ డివిజన్అధ్యక్షులు పొలిపాక అంజయ్య జన్మదినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ను,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు,అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంజయ్య పార్టీ పటిష్టతకు నిర్విరామంగా కృషి చేశారాని,తన జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం విద్య పై తనకు ఉన్న మక్కువను ప్రతిబింభిస్తుందని పేర్కొన్నారు.రేవంతన్న సర్కార్ విద్యావ్యస్థలో విప్లవాత్మక మార్పులు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాగా చదువుకొని,ఉన్నత విద్యను అభ్యసించి బాధ్యత గల పౌరులుగా తమ పాఠశాలకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్,నవీన్,జెమినీ, వేణు,యాదగిరి,రాజు,ఉదయ్ కిరణ్,మల్లేష్,సుజాత,నవీన్,కిషోర్,నిక్కీ,రజిత, జ్యోతి,సురేషగౌడ్, హర్ష రెడ్డి,సుబ్బు,యాకుబ్, సమయ్య,కిషోర్,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.